ప్రచురణార్హమైన

భారత దేశ సర్వోన్నత న్యాయస్థానము

క్రిమినల్ అప్పీల్ సంబంధిత అధికార పరిధి

క్రిమినల్ అప్పీల్ నెంబర్.1901/2019

(ఎస్.ఎల్.పి.(క్రిమినల్) నెంబర్.8136/2018 నుండి వెలువడిన)

పునీత్ దాల్మియా .... అప్పీల్ దారుడు

మరియు

కేంద్ర నేర పరిశోధక శాఖ, హైదరాబాద్ .... ప్రతివాది

తీర్పు

**ఎమ్.ఆర్.షా., న్యాయమూర్తి.**

లీవ్ అనుమతించబడినది.

2. క్రిమినల్ పిటిషన్ నెం. 3880/2016 నందు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట ఉన్నత న్యాయస్థానము జారీ చేసిన 10.09.2018నాటి తీర్పు మరియు ఉత్తర్వుల వలన ఆవేదన మరియు అసంతృప్తి చెంది , C.C. నెంబర్ 12/2013 పై చార్జ్-షీట్ కు స ంబంధించిన వారిలోనూ అసలు నిందితుడు, తన వ్యక్తి గత ఉనికి/హాజరీ మినహాయింపు గురించిన తిరస్కరణ ఉత్తరువుల పైన ప్రస్తుత అప్పీలు వేయుట జరిగినది.

3. ప్రాజ్ఞ ప్రిన్సిపల్ స్పెషల్ జడ్జ్ సి.బి.ఐ , కేసులు , హైదరాబాద్ , సమక్షం నందు , సి.సి. నెంబర్ 12/2013 నందలి చార్జి షీట్ సంబంధిత కేసు నందు ప్రస్తుత అప్పీలు దారుడు నెంబర్ .3 గా ఉన్నాడు. అవినీతి నిరోధక చట్టం లోని సెక్షన్ 420.409 ,ఐ.పి.సి చదువబడిన 120(బి) మరియు13(1)(సి) మరియు (ఎస్) తో చదువబడిన సెక్షన్లు 9 , 12, 13 (2) ద్వారా శిక్షార్హమైననేరములపై, 3-05-2013 ఉత్తర్వుల ద్వారా నేరారోపణకు సంజాయిషీ కోరుతూ , క్రింది కోర్టు అప్పీలుదారుని ఆదేశించుట జరిగినది. 07-06-2019 నాటి ఉత్తర్వువుల ద్వారా అప్పీలుదారునికి బెయిల్ మంజూరైనది. కానీ , ఉన్నత న్యాయస్థానము ఆదేశాల వలన , అప్పీలు

దారుడు ప్రతి శుక్రవారం నాడు , క్రింది కోర్టు సమక్షంలో హాజరు కావలసి ఉండును. అప్పీలుదారుడు అసలు నిందితుడు నెంబర్.3 , యొక్క కేసు ఏమంటే అప్పీలుదారుడు 2013 నుండి ప్రతి శుక్రవారం రోజు క్రింది కోర్టు సముఖంలో హాజరు అవుతున్నాడు.

3.1. అప్పీలుదారుడు, సెక్షన్ 205, సి.ఆర్.పి.సి., ప్రకారం, వ్యక్తిగత హాజరీ మినహాయింపు కోరుతూ క్రింది కోర్టులో ధరఖాస్తు చేయుట జరిగినది. అప్పీలుదారుని తరపున , తాను అనేక కంపెనీల బోర్డులో డైరెక్టర్ అని, కంపెనీ యొక్క వ్యాపార అత్యవసరముల దృష్ట్యా దైనందిన వ్యవహారముల నిర్వహణలో ముందుగానే తీరిక లేకుండా ఉన్నానని సమర్పించుట జరిగినది. ప్రతి శుక్రవారం , క్రింది కోర్టు ముందు హాజరు అవుటకు తాను ఢిల్లీ నుండి హైదరాబాద్ కు ప్రయాణం చేయవలసి ఉంటుందని , దానికి రెండు రోజులు మించి వ్యవధి తీసుకుంటుందని కూడా అప్పీలు దారుని తరపున సమర్పించుట జరిగినది. అందువలన అప్పీలు దారుని తరపున , వాదన ప్రకారం ప్రతి శుక్రవారం రోజున కేసు పోస్టింగ్ చేయుట వలన , కలుగుతున్న నిరాటంకమైన ఆర్థిక నష్టాలకు , అదనంగా వ్యాపార నిర్భంధములు ఎదుర్కొనుటలో అనవసర ఇబ్బందులు పడుతునట్లు పేర్కొనుట జరిగినది. ఈ సందర్భంలో, తన వకీలు శ్రీ భరధ్వాజ్ రెడ్డిని , తన తరపున హాజరు అవుటకు అనుమతిస్తూ , తన వ్యక్తిగత హాజరీని మినహాయించాలని, అభ్యర్ధించుట జరిగినది.

3.2 ప్రతివాది –సి.బి.ఐ చే ఇటువంటి ధరఖాస్తూ వ్యతిరేకించబడినది. క్రింది కోర్టు ముందు తన వ్యక్తిగత హాజరీని మినహాయింపు కోరుతూ , వాది సమర్పించిన ఆధారములు సంగతమైనవి కావని , మరియు అవి గౌరవ క్రింది కోర్టు ముందు సెక్షన్ 205 , సి.ఆర్.పి.సి., క్రింద హాజరీ మినహాయింపుకు ఆధారము కాజలదని సి.బి.ఐ. తరపున సమర్పించుట జరిగినది. సి.బి.ఐ. తరపున వాది తీవ్రమైన ఆరోపణలు/నేరారోపణలు ఎదుర్కొంటునట్లుగా కూడా , వాదించుట జరిగినది. గౌరవనీయ సి.బి.ఐ కేసుల ప్రిన్సిపల్ స్పెషల్ జడ్జ్ , హైదరాబాద్ , అటువంటి అప్లికేషను తిరస్కరించుట జరిగినది. గౌరవ క్రింది కోర్టు జారీ చేసిన ఉత్తర్వులపై భాదితుడైన వాది , ఉన్నత న్యాయస్థానములో పిటిషన్ దాఖలు చేయుట జరిగినది. ఆక్షేపిత తీర్పు మరియు ఉత్తర్వుల ద్వారా , అటువంటి దరఖాస్తును కొట్టి వేసి , గౌరవ క్రింది కోర్టు ఉత్తర్వులను స్థిర పరుస్తూ , క్రింది కోర్టు ముందు ఆయన వ్యక్తిగత హాజరీని మినహాయింపు తిరస్కరించబడినది. అందువలన ప్రస్తుత అప్పీలు వచ్చినది.

4. శ్రీ ముకుల్ రోహతి మరియు శ్రీ నీరజ్ కిషన్ కౌల్ , గౌరవ అనుభవజ్ఞ న్యాయవాదులు , వాది తరపున హాజరై, తీవ్రమైన వాదనలు వినిపిస్తూ , ప్రస్తుత కేసు యొక్క వాస్తవములు , పరిస్థితుల దృష్ట్యా వాది యొక్క వ్యక్తిగత హాజరీని మినహాయింపు కొరకు సమర్పించిన , అభ్యర్ధులను తిరస్కరించుటలో,

ఉన్నత న్యాయస్థానము మరియు గౌరవ క్రింది కోర్టు ఉపేక్షించ తగని పొరపాటు చేసి నారని , వాదించుట జరిగినది.

4.1 గౌరవ అనుభవజ్ఞ న్యాయవాదులు , వాది తరపున , ఉద్రేక పూర్వకమైన రీతిలో , వాది 2013 సంవత్సరముల నుండి ప్రతి శుక్రవారం రోజు గౌరవ క్రింది కోర్టు ముందు హాజరవుతునట్లుగా , మరియు చార్జి షీట్ ముందుగానే వేసినట్లుగా , వాదించినారు. ఆ ఎఫ్.ఐ.ఆర్ మీద 13 చార్జి షీట్లు ఈ కేసులో ఉన్నట్లు , మరియు అనేక మంది నిందితులు ఉన్నట్లు కూడా చెప్పుట జరిగినది. క్రింది కోర్టు సమక్షంలో వాది యొక్క వ్యక్తిగత గైహాజరీ , మరియు సడలింపు అనుమతి లభించిన పక్షంలో , విచారణ వ్యవహార సరళిలో అడ్డురానని , వకీలు ద్వారా హాజరవుతానని , మరియు తన గైహాజరీలో సాక్ష్యము నమోదుకు తాను వ్యతిరేకించనని హామీ సమర్పించుటకు వాది , సిద్ధమేనని , తెలియపరిచేను. గౌరవ క్రింది కోర్టు సమక్షానికి , ఎప్పుడు అవసరమైనా , ఆజ్ఞాపించినా హాజరు అవుతానని, వాది తరపు తెలియపర్చబడినది. ఏ ఇతర నిబంధనలు , సరియైనవని , అర్హమైనవని భావించి, ఈ కోర్టు విధించిన సందర్భంలో తాను బద్ధుడై ఉండునని అంగీకారమేనని వాది పక్షమున , అదనంగా సమర్పించుట జరిగినది.

4.2 ఇదే ఎఫ్.ఐ.ఆర్ నుండి వచ్చిన కేసులలోని , నిందితులలో, ఇద్దరు నిందితులకు , వారిద్దరూ , హైదరాబాద్ నివాసులైనప్పటికి , వారి వ్యాపార వ్యవహారాల ఆధారంగా , వారికి వ్యక్తిగత హాజరీ విషయంలో, ఇంతకు పిమ్మటే , శాశ్వత మినహాయింపు , గౌరవ క్రింది కోర్టు , అనుమతించినట్లుగా , వాది తరపున, అదనంగా గౌరవ న్యాయవాది తెలియపరుచుట జరిగినది.

4.3 ప్రతి శుక్రవారం రోజున , గౌరవ క్రింది కోర్టులో తన హాజరీకి మినహాయింపు కోరుతూ చేసిన అభ్యర్ధనను, బలపరిచే విధంగా ఉన్న , ఈ కోర్టు యొక్క (2001) 7 ఎస్.సి.సి. , 401 లోని , **భాస్కర్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ మరియు వి.భివానీ దేనిమ్ మరియు అప్పేరల్స్ లిమిటెడ్ మరియు** (2018) 4 ఎస్.సి.సి. 608 లోని **రామేశ్వర్ యాదవ్ మరియు స్టేట్ ఆఫ్ బీహార్** నిర్ణయములను **వాది** తరపున న్యాయవాది ప్రస్తావించుట జరిగినది.

4.4 పైన తెలిపినటువంటి అభ్యర్ధనలు చేస్తూ మరియు పైన చెప్పినటువంటి ఈ కోర్టు యొక్క తీర్పులను ఆధారము చేసుకొని , ప్రస్తుత అప్పీలును తనకు అనుకూలంగా స్వీకరించవల్సిందిగా , తత్ఫలితంగా వాది సమర్పించిన , తన క్రింది కోర్టు ముందు హాజరికి మినహాయింపు కోరుతూ తన మనవిని స్వీకరించవల్సిందని అభ్యర్ధన.

5. ప్రస్తుత అప్పీలును , గౌరవ ఎస్.జి. శ్రీ విక్రంజిత్ బెనర్జీ , ప్రతివాది – సి.బి.ఐ. , తరపున తీవ్రంగా వ్యతిరేకించుట జరిగినది.

5.1 ప్రతివాది – సి.బి.ఐ. , తరపున , విజ్ఞులు , ఎ.ఎస్.జి. ,శ్రీ బెనర్జీ , అతి తీవ్రమైన వాదన వినిపిస్తూ,క్రింది కోర్టు ముందు వ్యక్తిగత హజరీ అవుటకు , తన వ్యాపార లావాదేవీలు , వాణిజ్య వ్యవహారాలలో మునిగి ఉండు కారణం రీత్యా తనకు అసౌకర్యంగా ఉందని తెలియపర్చు కారణములు, తాను క్రింది కోర్టు ముందు వ్యక్తిగత హజరీ మినహాయింపు కోరుటకు సమర్పించిన కారణములు, సెక్షన్ 205 సి.ఆర్.పి.సి. , లోబడి దరఖాస్తుకు , సరియైనవి కావని , గౌరవ క్రింది కోర్టు మరియు ఉన్నత న్యాయస్థానం సరిగానే నిర్ణయించిదని, చెప్పుట జరిగినది.

5.2 విజ్ఞులు , ఎ.ఎస్.జి. ,శ్రీ బెనర్జీ , తదుపరి వాదన , క్రింది కోర్టు ముందు , వాది యొక్క వ్యక్తిగత హజరీకి మినహాయింపు అనుమతించిన సందర్భంలో , తదుపరి విచారణకు సహకరించక పోవచ్చునని, మరియు విచారణలో జాప్యం జరుగవచ్చని , ఉన్నత న్యాయస్థానం అతి స్పష్ట ంగా గుర్తించినట్లు ఆయన తన వాదన వినిపించినారు. వాది–నిందితుడు మరియు ఇతరులు , రాష్ట్రము మరియు దేశం యొక్క ఆర్థిక వ్యవస్థకు తీవ్ర నష్టము కలిగించు అతి తీవ్ర నేరములలో పాల్గొన్నారని వాదించినారు. అందువలన , విచారణ అతి శీఘ్రముగా ముగించవలసి ఉన్నది. విచారణ నిర్వహణ , విషయంలో మరియు ముగించు విషయంలో , వాది మరియు ఇతర నిందితుల యొక్క ప్రవర్తన , సవాలు చేయబడిన తీర్పు మరియు హైకోర్టు ఉత్తర్వులలో ప్రత్యేకమైన పరిగణన చేయబడినవని , సర్పించుట జరిగినది. క్రింది కోర్టు ముందు , వాది హాజరవుట విషయంలో తన కేసు పరిశీలనార్హమైనదని నిర్ధారించలేక పోయినారని. ఇందువలన, చెప్పబడినది.

5.3 అప్పీలుదారుల పక్షాన వాదించిన విజ్ఞన్యాయవాది , ఆధారపడిన , ఈ కోర్టు యొక్క తీర్పులైనటువంటి (పైన చెప్పబడిన) **భాస్కర్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ మరియు రామేశ్వర్ యాదవ్** విషయం సంబంధించి అవి ప్రస్తుత కేసులోని విషయములను ,కేసులోని వాస్తవములు అందు చేరియున్న నేర తీవ్రత మరియు గంభీరతకు , వాటిని అన్వయి ంపలేమని, విజ్ఞ ఎ ఎస్ జి , ప్రస్తావించిరి. మరియు (పైన చెప్పబడిన) భాస్కర్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ , లోని తీర్పు , సెక్షన్ 138 , నెగోషియబుల్ ఇన్స్ట్రుమెంట్స్ ఎక్ట్ (చెల్లింపు బదలాయింపు ఉపకరణ చట్టం) క్రింద నేర సంబధిత కేసు అని , **రామేశ్వర్ యాదవ్** (పైన చెప్పబడిన) లోనితీర్పు డౌరీ ప్రొహిబిషన్ ఎక్టు (వరకట్న నిషేదిత చట్టం) లోని సెక్షన్ 498–ఎ మరియు సెక్షన్ 4 కి సంబంధిత కేసు అని చెప్పబడినది . ఈ కారణ ంగా, ప్రస్తుత అప్పీలు ను కొట్టివేయాలని ప్రార్థన.

6. సంబంధిత కక్షిదారుల పక్షాన గౌరవ న్యాయవాదుల వాదన , సుధీర్ఘముగా వినుట జరిగినది , తొలుత గుర్తించవాల్సినది ఏ మనగ , వాది ప్రతి శుక్రవారం రోజు , గౌరవ క్రింది కోర్టు సమక్షంలో హాజరు కావాల్సి ఉన్నది, మరియు ఈ విధంగా అప్పీలుదారుడు, ప్రతి శుక్రవారం రోజున, క్రింది కోర్టు సమక్షానికి 2013 నుండి హాజరు వేసుకొంటున్నారు. రికార్డులో , అప్పీలుదారుడు , విచారణకు జాప్యము కలుగచేసినట్లు , ఎటువంటి సందర్భంలో , గుర్తింప బడలేదు. తన న్యాయవాది ద్వారా ప్రాతినిధ్యము వహిస్తూనే ఉన్నారు. అప్పీలుదారుడు ఢిల్లీ శాశ్వత నివాసి , అనేక కంపెనీల బోర్డుల్లో డైరెక్టర్ గా ఉన్నారు. ఢిల్లీ నుండి హైదరాబాద్ సుమారు 1500 కి.మీ. దూరంలో ఉన్నది. ఆ కారణంగా గౌరవ క్రింది కోర్టులో ప్రతి శుక్రవారం రోజున వ్యక్తిగత హాజరును మినహాయింపు కోరుట జరిగినది. సి.ఆర్.పి.సి., సెక్షన్ 205 ప్రకారము దరఖాస్తు సమర్పించినారు మరియు ప్రతి వాయిదాకు తన న్యాయవాది శ్రీ భరద్వాజ్ రెడ్డి హాజరు అవుతారని , తాను ఏటువంటి వాయిదాలు తన పక్షాన కోరబోరని చెప్పియున్నారు. **భాస్కర్ ఇండస్ట్రీస్ లిమిటెడ్** (పైన చెప్పబడిన) మరియు **రామేశ్వర్ యాదవ్** (పైన చెప్పబడిన) కేసు విషయంలో , ఈ కోర్టు సెక్షన్ 205 , సి.ఆర్.పి.సి క్రింద దరఖాస్తు యొక్క అవకాశం , పరిధులను పరిశీలించు సందర్భము ఏర్పడినది. భాస్కర్ ఇండస్ట్రీస్ విషయంలో , ఈ కోర్టు గమనించింది ఏమంటే , న్యాయం యొక్క శ్రేయస్సు దృష్ట్యా కోర్టు కనుక సంతృప్తి చెందినట్లైతే, కోర్టు ముందు నిందితుడి వ్యక్తిగత హాజరీని బలవంతము చేయవలసిన అవసరం లేదు ,మరియు కోర్టుకు హాజరీని మినహాయించు అధికారం కలదు. అనేక కారణాల దృష్ట్యా , ఇట్టి అసాధారణ కలిగించు కేసులో , కోర్టు ముందు నిందితుడి వ్యక్తిగత హాజరీని తప్పని సరి చేయుటను అతి కఠినమైనదిగా కోర్టు భావించినట్లైతే , పైన చెప్పిన తీర్పులో , ఈ కోర్టు గమనించినది ఏమనగా , నేరారోపణ విచారణ ఎదుర్కొంటున్న అట్టి నిందితునకు , ఈ కోర్టు ఊరట సమకూర్చవచ్చును. పైన చెప్పబడిన తీర్పులో ఈ కోర్టు సాధారణ నియమం ప్రకారం , నిందితుడి సమక్షంలో సాక్ష్యం తీసుకోవాల్సి ఉంటుందని, గుర్తించుట ' మరియు నిర్ణయించుట జరిగినది. ఏమైనప్పటికీ , నిందితుడు గైహాజరీలో కూడా , కోర్టు లో ఆయన పక్షాన తన న్యాయవాది తప్పక హాజరై ఉండాలి. అది కూడా తనను కోర్టు సమక్షానికి హజరీ మినహాయింపు అనుమతించినప్పుడు మాత్రమే. పేరాలు 14 ,17,18, మరియు 19 లను, ఈ కోర్టు గమనించిన పిమ్మట ఈ క్రింది విధంగా నిర్ణయించుట జరిగినది.

'' 14. సాధారణ రూల్ ప్రకారం , నిందితుడి సమక్షంలో సాక్ష్యం తీసుకొనవలెను. కానీ అతని న్యాయవాది కోర్టు లో హాజరు కావాలి , మరియు నిందితుడు కోర్టులో హాజరీకి మినహాయింపు అనుమతి ఉన్న సందర్భంలో మాత్రమే అటువంటి సాక్ష్యం నిందితుడి గైహాజరీ లో కూడా క్రిమినల్ కోర్టు యొక్క క్రిమినల్ న్యాయపాలన ప్రాధమిక ఉద్దేశ్యమై ఉండాలి. దీని నిమిత్తం , కోర్టు యొక్క కేసు

సంబంధిత నిర్వహణ వ్యవహారముల పురోగతిని రిజిస్టర్ చేయవలెను. నిందితుడి కోర్టులో హాజరీ , తనను కేవలం కోర్టులో చూచుట కొరకు మాత్రమే కారాదు కోర్టు విచారణ కొనగించుటకు సాయపడుటకు మాత్రమే నిందితుడి కోర్టు గైహాజరీలో కూడా , కోర్టు విచారణ పురోగతి సాధించినట్లైతే, ఒక కేసులో ఒక నిందితుడు , తనను తాను కోర్టులో హాజరీ ఆగుట నిమిత్తం తాను ఎదుర్కొను ఇబ్బందుల పరిమాణమును బట్టి , దానిని పరిగణలోనికి కోర్టు తప్పకుండ తీసుకొనవచ్చును.

17. అందుచేత , సముచితమైన కేసుల విషయంలో మేజిస్ట్రేట్ నిందితుడి మొదటి హాజరీ విషయంలో కూడా, తన న్యాయవాది ద్వారా అనుమతించుటకు అధికారం కలిగి ఉండును. వ్యక్తిగత హాజరీకి మిహాయింపు పొంది ఉన్న నిందితుడి , విషయంలో, మేజిస్ట్రేట్ , నిందితుడి న్యాయవాది ద్వారా చేసిన మనవి రికార్డు చేయుటకు , అధికారము కలిగి ఉండును. కోడ్ నందలి సెక్షన్ 317 ను పైన చెప్పిన సమగ్ర దృష్టితో చూడవలసి ఉన్నది , ఎందువలనంటే , కేసు విచారణలోని తదుపరి చర్యల కొరకు కూడా కోర్టుకు , నిందితుడి వ్యక్తిగత హాజరీని మిహాయించు విషయంలో , అధికారం కలదు (తను , న్యాయవాది ద్వారా కేసులో ప్రాతినిధ్యం వహించుయున్న యెడల) ఏది ఏమైనా , అటువంటి పరిస్థితులలో కోర్టు తీసుకొనవలసిన జాగ్రతలు ఏమనగా తాను , అటువంటి కేసులలో తాను నిందితుడను విషయంలో తన గుర్తింపును తాను వివాద పర్చనని కోర్టు సంతృప్తి కలిగించు విధంగా హామీని ఇచ్చిన పక్షంలో మరియు , తన న్యాయవాది తన తరపున కోర్టులో హాజరు అవుతానని , మరియు తన గైహాజరీ లో సాక్ష్యం తీసుకొనుటకు అభ్యంతర పర్చనని తెలిపిన నిందితునకు మాత్రమే ఆట్టి సౌలభ్యత అనుమతించవలెను. సాక్ష్యులను విచారించుటతో కలసి , తదుపరి కేసు నిర్వహణ పురోగతి కొరకు అటువంటి జాగ్రత్తలు అవసరము.

18. న్యాయబద్ధమైన ఒక ప్రశ్న అడగవచ్చును – నిందితుడు నియమించిన (తన వ్యక్తిగత హాజరీని మిహాయింపు కలిగిన) న్యాయవాది హాజరు కానీ సందర్భంలో లేక న్యాయవాది కేసు నిర్వహణలో సహకరించని సందర్భంలో , ఏమి జరగవచ్చును ? అటువంటి అనుకోని పరిస్థితుల విషయంలో చట్ట సభలు జాగ్రత్తలు తీసుకున్నవని మనం గుర్తించగలం విచారణలో ఏ దశలోనైనా , నిందితుడి వ్యక్తిగత హాజరీకి , తన విచక్షణలో , మేజిస్ట్రేట్ ఉత్తర్వులు ఇవ్వవచ్చునని , సెక్షన్ 205(2) చెప్పుచున్నది. విచారణలో, ఏదేని తదుపరి దశలో, వ్యక్తిగత హాజరీకి ఆదేశమిచ్చు, విచక్షణ మేజిస్ట్రేట్ కు సెక్షన్ 317 (1) లోని ఆఖరి అంగము , కల్పించు చున్నది. అటువంటి హాజరీని నిర్బంధముగా చేయుటకు ఇతర చర్యలు కూడా ఆయన తీసుకొనవచ్చును.

19. అందుచేత , పరిస్టితి ఈ క్రింది విధంగా పరిష్కార మగును: సమన్లు కేసు విషయంలో , నిందితుడి వ్యక్తిగత హాజరీని మినహాయించుటను , పూర్తి కేసు పర్యంతరము లేక అటువంటి విచారణలో ఏదేని ఒక దశలో గాని , ఒక వేళ , వ్యక్తిగత హాజరీ , అతనికి అత్యంత భాధాకరము , విపత్కరమౌతుందని, గుర్తించిన ఎడల మరియు దానితో పోల్చినట్లితే వచ్చు లాభదాయకత స్వల్పమైతే అట్లు అనుమతించుటను మేజిస్ట్రేట్ తన అధికారమునకు లోబడి తన న్యాయ విచక్షణకు లోబడి ఉన్నది. నిందితుడు దూర ప్రా ంతము నివాసి అయినచో , లేక వ్యాపారంలో ఉన్నట్లైన , లేక వేరేదైనా భౌతిక లేక ఇతర మంచి కారణముల రీత్యా , నిందితుడి వ్యక్తిగత హాజరీ మినహాయింపు , కేవలం న్యాయం యొక్క శ్రేయస్సు దృష్ట్యా సమంజసమేనని , మేజిస్ట్రేట్ భావించినట్లయితే , అతి అరుదైన కేసులలో మాత్రమే తన విచక్షణాధికారం వినియోగించ వచ్చును. ఏది ఏమైనప్పటికి మేజిస్ట్రేట్ , అటువంటి సౌలభ్యం నిందితునకు అనుమతించిన సందర్భంలో , పైన చెప్పబడిన జాగరూకతలు వ్యవహారికంగా తీసుకొనవలెను. మనం పునరుధ్ఘాటించవసినది ఏమనగా , అధీకృత వకీలు ద్వారా మేజిస్ట్రేట్ కు, తన వ్యక్తిగత హాజరీ మినహాయింపు కోరుతూ నిందితుడు కోరినచో, అన్ని విషయములు పరిశీలించి, ముందుకు వెళ్లే ముందు తగినట్లు ఉత్తర్వులు ఇవ్వవలెను.” ప్రస్తుత కేసులో ఆరోపించిన నేరముల కన్నా, ఈ కోర్టు ముందు ఉన్న , పైన చెప్పబడిన రెండు కేసులలోని ఆరోపణలు తక్కువ తీవ్రత కల్గినవి. ఏది ఏమైనా , (పైన చెప్పబడిన) భాస్కర్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ కేసులో ఈ కోర్టు గుర్తించిన మినహాయింపు కొరకు షరతులు , ప్రస్తుత కేసులోని వాస్తవములను అన్వయించ వచ్చును మరియు అప్పీలుదారుని హామీ పత్రము సమర్పించిన పిదప , దాని వలన న్యాయ రక్షణ జరుగును మరియు తీర్పు యొక్క ముగింపుకు , అట్టి మినహాయింపు , వలన ఫలితం ఏవిధమైన ప్రభావము చూపరాదు. ఈ దశలో, ఏ సందర్భంలోనేనా, అప్పీలుదారుడు, విచారణకు ఆటంకం / జాప్యం చేయు ప్రయత్నం చేసినట్లు రికార్డులో పేర్కొన్న విషయం ఉన్నది లేనిది గుర్తించవలసిన అగత్యమున్నది. ఈ దశలో, ఇదే ఎఫ్.ఐ.ఆర్ లోని ఇతర ఇద్దరు సహ – నిందితులకు మినహాయింపు కొరకు దరఖాస్తులు ఒకే విధమైన ఆధారములపై ఒకటి ఉన్నత న్యాయస్థానము ద్వారాను , ఇంకొకటి క్రింది కోర్టు ద్వారాను , మినహాయింపును అనుమతి పొందియున్న , విషయం గుర్తించవలసిన అగత్యమున్నది.

7. పైన చెప్పిన విషయం దృష్ట్యా మరియు , పైన చెప్పబడిన కారణముల దృష్ట్యా , కేసు యొక్క వాస్తవములు, మరియు పరిస్థితుల దృష్ట్యా , ప్రస్తుత అప్పీల్ అనుకూలముగా తీర్పు చెప్పబడినది. సవాలు చేయబడిన ఉన్నత న్యాయస్థానము మరియు క్రింది కోర్టు మరియు ఉత్తర్వులు , ద్వారా , అప్పీలుదారుని సి.ఆర్.పి.సి , సెక్షన్ 205 క్రింద తిరస్కరించడగ ం, వాటిని ఈ విధంగా రద్దు

చేయబడి, తత్ఫలితంగా , అప్పీల్ దారుని క్రింది కోర్టు ముందు , అన్ని వాయిదా తేదీలకు హాజరు మినహాయింపు, మరియు తన న్యాయవాది శ్రీ భరద్వాజ్ రెడ్డి ద్వారా , తన పక్షాన హాజరువుటను , అప్పీలుదారుని దరఖాస్తు ఈ క్రింది షరతులపై, అనుకూలముగా స్వీకరించబడినది :

గౌరవ క్రింది కోర్టుకు, తాను, కేసులో తన గుర్తింపును వివాద పర్చనని, మరియు అనుమతి పొందిన తన తరపున న్యాయవాది,

శ్రీ భరద్వాజ్ రెడ్డి , ప్రతి తేదీ నాటి విచారణకు హాజరు కాగరని , తన గైర్హాజరీలో సాక్ష్యము రికార్డు చేయుటను, మరియు తన పక్షాన గాని మరియు/తన న్యాయవాది శ్రీ భరద్వాజ్ రెడ్డి గాని , వాయిదా కోరబోరని, అప్పీల్ దారుడు హామీ సమర్పించవలెను.

(1) నేరారోపణలు కూర్చు నిమిత్తము , మరియు ఇతర విచారణ తేదీల కొరకు , ఎప్పుడైనా, గౌరవ క్రింది కోర్టు, తన హజరీని కోరినట్లయితే, అప్పీల్ దారుడు హాజరుకావలెను.

(2) అప్పీల్ దారుని తరపున ప్రతినిధ్యము వహించవలసిన న్యాయవాది , శ్రీ భరద్వాజ్ రెడ్డి , ప్రతి వాయిదాకు గౌరవ క్రింది కోర్టు ముందు హాజరు విషయంలో , విఫలమైన ఎడల మరియు లేక ఎట్టి వాయిదా నైనను, అప్పీల్ దారుని తరపున కోరినట్లయితే మరియు / లేక అప్పీల్ దారుడు మరియు / లేక అతని న్యాయవాది విచారణ జాప్యానికి ప్రయత్నం చేసినట్లు గౌరవ క్రింది కోర్టు అభిప్రాయపడిన సందర్భంలో, సెక్షన్–205 (2) , సి.ఆర్.పి.సి.కి ప్రకారము గౌరవ క్రింది కోర్టు , తన అధికార వినియోగము చేయగలరు, మరియు అప్పీలుదారుని, ప్రతి వాయిదాకు హాజరు కావలెనని ఉత్తర్వులు ఇవ్వవచ్చును.

పైన చెప్పబడిన షరతుల పై, ప్రస్తుత అప్పీలు తీర్మానించబడినది.

న్యాయమూర్తి

(అశోక్ భూషన్)

న్యాయమూర్తి

(ఎమ్.ఆర్.షా)

న్యూ ఢిల్లీ,

డిసెంబర్ 16, 2019,

**గమనిక :** స్థానిక భాషలో అనువదించబడిన తీర్పు అతడు / ఆమె యొక్క స్థానిక భాషలో అర్థం చేసుకోవడానికి మాత్రమే పరిమితము. ఇది ఏ ఇతర ప్రయోజనాల కోసం ఉపయోగించరాదు. అనువదించిన స్థానిక భాష తీర్పు మూలమునకు ఆంగ్లములో గల తీర్పు ప్రామాణికమైనది.